# అచ్యుతం సలహా

జె.వి. సుబ్బులక్ష్మి



చుట్టూ కాగితాల గుట్ట వేసుకుని తల పట్టుక్కూచున్న రామానందాన్ని చూసి నవ్వాడు అప్పుడే లోపలికి వచ్చిన అచ్యుతం.

"ఏమిట్రా ప్రామిసరీ నోట్లు ముందు వేసుక్కూచున్న వడ్డీ వ్యాపారిలా అలా కూచున్నావ్? ఏమిటి వెతుక్కుంటున్నావ్" అన్నాడు.

కాగితాల గుట్టలోంచి తలెత్తి చూశాడు రామానందం.

"ప్రామిసరీ నోట్లు కాదు. నా బుర్రను తినేస్తున్నాయి."

"ఏమిటి చెదపురుగులా. నే చెప్పలా నీది మట్టి బుర్రని."

"అమిత రుచికరమైన ద్రాక్షపండు మట్టిలోంచే పుడుతుంది. ఈ మట్టి బుర్రలోంచి ఎన్ని అయిడియాలు రాలేదూ."

# తెలుగు గజల్-7

గులాబీపువ్వు చూడగనే
బలేగా మురిసిపోబోకు
కనబడని ముళ్ళు ఎన్నెన్నో—ఓ
మనసా! మరిచిపోబోకు.

మహలులో కాపురాలున్నా
మజాగా తిండి తింటున్నా
తునుకు కరువైన బ్రతుకులను—ఓ
మనసా! మరిచిపోబోకు.

వలచిచూస్తే వసంతాలు
అలిగిచూస్తే అగాధాలు
కనుల కెంతెంత పదునుందో—ఓ
మనసా! మరిచిపోబోకు.

చెట్టు పూచిందా ఉల్లాసం
చేను పండిందా సంతోషం
మట్టిలో ఎంత విలువుందో—ఓ
మనసా! మరిచిపోబోకు.

నింగిలో తాను కొలువుంది
నేలపై జాలి పడుతుంది
మబ్బుకెంతెంత మనసుందో—ఓ
మనసా! మరిచిపోబోకు.

పగటి కలలుండి ఏం లాభం?
ప్రగతికే ఎంత అవరోధం
క్షణం చేజారితే అంతే—ఓ
మనసా! మరిచిపోబోకు.

మంచుమలపైన నీవుంది
పొంచి ఒక లోయ చూస్తుంది
'సినారె' మాట లోతెంతో—ఓ
మనసా! మరిచిపోబోకు.

—డాక్టర్ సి. నారాయణరెడ్డి

"మరి అంత ఐడియాలున్న వాడివి నీకు వచ్చిన బాధ ఏమిటి?" అచ్యుతం అడిగాడు రామానందాన్ని.

"సస్పెన్స్" అన్నాడు రామానందం.

"సస్పెన్సా?"

"అవును. బ్రహ్మాండమైన సస్పెన్సు. ఇప్పుడు అర్జంటుగా ఓ సస్పెన్సు కథ రాయాలి. ఆయిడియాలైతే వున్నాయనుకో—అయినా ఏదో ఒక్కటే నాకు బాగా నచ్చింది సెలక్టుచేసి పంపుదామని నా ఆశ."

"నిజంగానే సస్పెన్సుగా వుంది. కాస్త విడమర్చి చెప్పు." కుర్చీలో కూర్చుంటూ అన్నాడు అచ్యుతం

"కథల పోటీ. సస్పెన్సు కథల పోటీ."

"మరి ఏమన్నా రాశావా?"

"ఆఁ కొన్ని రాశాను. అయితే...."

"ఊఁ సరె సరే! నీ ప్రాబ్లెం నాకర్థమైంది. నువ్వు చదువు వింటాను."

రామానందం ఒక నిముషం మౌనంగా కూర్చున్నాడు. ఆ తర్వాత కాగితాల గుట్ట వెతికి ఒక కట్టను బయటకు తీశాడు.

"సరే చదువు తాను విను."

"ఆమె ఓ అందమైన యువతి. చక్రాల్లాంటి కళ్ళు. గులాబీ వంటి వళ్ళు ముత్యాల్లాంటి పళ్ళు. ఏ విధంగా చూసినా అంటగతే ఇరవై యేళ్ళ జవ్వని. వివాహాన్ని గురించి కోటి కలలు కంటోంది "

"ఇక ఆపు!" అచ్యుతం అన్నాడు.

"ఏం?"

"నువ్విలా ప్రారంభించావంటే ముగింపు ఎలా వుంటుందో నేను చెబుతాను. ఆ అమ్మాయికి పెళ్ళికాదు."

"అవుతుంది" రామానందం అన్నాడు.

"అయితే ఆ అమ్మాయి భర్త దుర్మార్గుడు అవుతాడు"

"కాదు అతడు చాలా మంచివాడు. భార్యను అమితంగా ప్రేమించే వాడు. అయితే"

"ఏ కాన్సరు లాంటి భయంకర రోగమో వచ్చి అతడు పూర్తి ఆరోగ్యవంతుడయితే!"

"అత్తగారో, ఆడబడుచో గయ్యాళి అవుతుంది."

"ఆ అమ్మాయికి అత్తగారు ఆడబడుచు లేకుంటే-"

"ఎదురింట్లో అద్దెకుంటున్న కాలేజీ కుర్రాడు ఆమె మీద కన్ను వేస్తాడు. ఆమె అతనిని అవమానిస్తుంది. అతడు పగబట్టి ఆమె బ్రతుకు నడి వీధికి లాగుతాడు. ఆమె భర్తకు ఆమె గురించి అనుమానం కలిగిస్తాడు."

"వాళ్ళకు ఎదురుగా ఇల్లు లేదు. ఉన్నా గది అద్దె కివ్వరు. ఇచ్చినా కాలేజీలో చదివే కుర్రాడికి అసలే ఇవ్వరు." అరిచాడు రామానందం.

"అయితే ఆ అబ్బాయి, అనగా యువతి భర్త ఆక్సిడెంట్‌లో చనిపోతాడు"

"కాదు అసలు ఆక్సిడెంట్లు అయ్యే పరిస్థితులు అతడికి ఎదురు కావు." రామానందం కోపంగా కేకలేశాడు. "చాలు! చాలు!! ఇందాకట్నుంచీ చూస్తున్నాను. ఆ అమ్మాయి మీద ఆమె భర్త మీద నీకెందుకంత కసి"

"నాకేం కసి లేదు. 'ఆ అమ్మాయి జీవితం వర్ధించిన విస్తరి. ఆమె కోరుకున్న వన్నీ దొరికాయి' అని రాస్తే ఇంక సస్పెన్సు ఏముంది?"

రామనాధం బిక్క మొహం వేసుకున్నాడు. తల విదిలించాడు.

"అమ్మాయి కథ లాభం లేదు. అమ్మాయిల జీవితాల్లో సస్పెన్సు లేదు. అబ్బాయి కథ చదువుతాను విను.

"చాల నిరుపేద కుటుంబం. ఒక కామందు దగ్గర పాలేరుగా పని చేస్తున్నాడు తండ్రి. ఆ యింట్లోనే పని మనిషిగా వుంది తల్లి. వాళ్ళకు ఒక కొడుకు. పనిలో పెట్టాలంటాడు తండ్రి. వద్దు చదివిద్దామంటుంది తల్లి. డబ్బెక్కడిదంటాడు తండ్రి. ఎలాగో చదివిద్దాం అంటుంది తల్లి" ఇంతవరకూ కథ విని మళ్ళీ బ్రేకు వేశాడు అచ్యుతం.

"ఈ కథకు మలుపులు రెండు విధములు. ఒకటి చదువుకోడానికి పరిసితులు అనుకూలించవు. [illegible]

తన కొడుకు జీవితం కాకూడదనీ. అతను బాగా చదువు కోవాలనీ పెద్ద ఉద్యోగం చెయ్యాలనీ కలలు కంటాడు.


రెండోది- కొడుకు చదువుకోడానికి పరిస్థితులు అనుకూలిస్తాయి. కొంత వరకూ వుచితంగా. కొంత వరకూ స్కాలర్‌షిప్పు మీద చదువుకుంటాడు. ఉద్యోగం కోసం వేట మొదలు పెడతాడు."

అప్పుడు రామానందం నోరు విప్పాడు.

"రెండోదే రైటు. అతడు ఉద్యోగం కోసం వేట మొదలు పెడతాడు. తర్వాత ...."

"ఎంత ప్రయత్నించినా అతడికి ఉద్యోగం రాదు లంచం. రికమెండేషన్ లేకుండా ఎవరూ అతడికి ఉద్యోగం ఇవ్వరు. అతడు విసిగి వేసారిపోతాడు. జీవితం మీద విరక్తితో ఆత్మహత్య...."

"చేసుకోడు. అతడికి ఉద్యోగం దొరుకుతుంది" రామానందం అచ్యుతం మాటలు తుంచుతూ అన్నాడు- "అతడి కథ విని జాలిపడి ఒక దయా మయుడు అతడికి తన దగ్గర ఉద్యోగం ఇస్తాడు."




"ఆ పేదవాడూ దయామయుడి కుమార్తె ప్రేమించుకుంటారు. దయామయుడు ఈవిషయంలో. దయామయుడు కాదు. వాళ్ళ పెళ్ళి జరగరాదని పట్టు బడతాడు. అంతట వాళ్ళు ఇంటి నుంచి పారిపోయి పెళ్ళిచేసుకుంటారు. సాంఘికంగా ఆర్థికంగా అనేక యిబ్బందులు పడతారు. లేదా అంత ధైర్యం లేకుంటే అమ్మాయిని తండ్రి కుదిర్చిన సంబంధం చేసుకోమని చెప్పి విశాలహృదయంతో త్యాగబుద్ధితో ఆమె జీవితంలోంచి నిష్క్రమిస్తాడు పేదవాడు." అచ్యుతం నిదానంగా నవ్వాడు.

రామానందం బుర్ర గోక్కున్నాడు.


"ఆల్రైట్. పేదవాడి కథలో సస్పెన్సు లేదు. ఒప్పుకుంటాను. ధనవంతుడి కథ చదవనా పోనీ" ఆశగా అడిగాడు.

"వద్దు. ధనవంతుడి కథ ఎలా వుంటుందో నేను చెబుతాను విను" అంటూ "అచ్యుతం కాసిని మంచినీళ్ళు యిప్పించు. నీతో అరిచి అరిచి గొంతుపోయింది. నాలుక పిడచకట్టింది" అన్నాడు.

రామానందం లేచి వెళ్ళి మరచెంబుతో నీళ్ళు తెచ్చి యిచ్చాడు. అచ్యుతానికి.

"మంచి నీళ్ళు నువ్వు తెచ్చావేం. అమ్మాయిగానీ మీ ఆవిడగానీ లేరా?"


# తలనొప్పి లెన్నెన్నో



## చికిత్స ఒకటి!

# అనాసిన్

### దీన్లో బాధనివారణశక్తి ఎక్కువగా ఉంది

వెంటనే ఉపశమనం యివ్వడం కోసం అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధానివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబు, పడిశెం, ఫ్లూ, నడుం నొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటికోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

ఇప్పుడు సురక్షితమైన ఫాయిల్ ప్యాకింగ్‌లో.




భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారించే ఔషధం.

* Licensed user of T.M.: Geoffrey Manners & Co.Ltd. GM-1-83 TL

# శ్రీ కప్పగంతుల మల్లికార్జునరావు

## నాటక రంగం

తెలుగు నాటకరంగంలోని వివిధ ప్రక్రియలతో ప్రత్యక్ష సంబంధం కలిగి, విమర్శనాదృష్టి అలవరచుకున్న విమర్శకులు తెలుగులో బహుకొద్దిమంది. ఆ కొద్దిమంది విమర్శకులలో శ్రీ కప్పగంతుల వారు అగ్రగామి.

హైస్కూల్ స్థాయి నుంచి నాటకాలు ఆడి, విస్తారంగా పుస్తకాలు చదివి, సాహిత్యంపై అభిరుచి పెంచుకుని రచయితగా, నటుడుగా శ్రీ మల్లికార్జునరావు తనకో వ్యక్తిత్వం సృష్టించుకోగలిగాడు.

"ఒంగోలియన్" అయిన కప్పగంతుల తండ్రి సదాచారపరుడు. ఆచారాలు కట్టుబాట్లు వున్న కుటుంబంలోంచి వచ్చి సంఘంలో వున్న మూఢాచారాలు, కృతక జీవితంపై విసుర్లు, అవహేళన చెయ్యగలగటం, మనిషిలో నిజాయితీ సత్ప్రవర్తన ఆశించడం శ్రీ కప్పగంతుల వారి రచనల్లో విశిష్టత. అందుకే కొన్ని నాటకాలు, అందులోని సంభాషణలు ఒక్కొసారి సహజత్వానికి భిన్నంగా కూడ గోచరిస్తాయి. అయితే తాను నమ్మింది, విశ్వసించేది నిర్భయంగా చెప్పగలగడం కప్పగంతుల వ్యక్తిత్వానికి గీటురాయి.

1957 నుంచి రచనా వ్యాసంగం మొదలుపెట్టినా, 1960 ప్రాంతాలలోనే నాటక రచయితగా గుర్తింపు లభించింది. ఆంధ్రనాటక కళాపరిషత్ హైదరాబాదు ఉత్సవాలలో 1963లో "పరిష్కృతి" నాటిక హైదరాబాదులో సంచలనం సృష్టించింది. ప్రసిద్ధ సంపాదకులు శ్రీ గోరా శాస్త్రిగారు 'ఆంధ్రభూమి' దినపత్రికలో రచయితను, నాటికలోని వస్తువునూ తీవ్రంగా నిరసించారు. ఆ నిరసన-రచయితగా కప్పగంతుల నిర్భీతికి నిదర్శనం.

అనంతపురంలో జరిగిన పరిషత్ ఉత్సవాల్లో ప్రదర్శింపబడ్డ "యాచకులు" ప్రయోగం దృష్ట్యా, రచనాపరంగాను విశిష్టమైన నాటకం. సమాజంలో పెద్దమనుషులుగా చలామణి అవుతున్న వ్యక్తులపై చురక! కులాంతర వివాహాలపై వ్రాసిన "సప్తపది" నాటకం ప్రదర్శన కూడా ప్రముఖుల ప్రశంసలు అందుకున్నది. శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రిగారు ఈ నాటకాన్ని బహుధా శ్లాఘించారు. "సాలెగూడు," "జ్వాల," "క్షంతవ్యులు," "ఉద్ధారకులు," "ఆశయా బద్ధతే లోకే" నాటికలు, "నీలి నీడలు", "మారనిమనిషి," "రథ చక్రాలు" నాటకాలు, విరివిగా బహుప్రాంతాల్లో పరిషత్తుల్లో ప్రదర్శింపబడ్డాయి, ఇవేకాక రేడియో నాటికలు వ్రాశారు.

నటుడుగా శ్రీ మల్లికార్జునరావు కొన్ని బహుమతులు పొందారు. అయితే రచయితగానే ఆంధ్రదేశం ఆయనను గుర్తించింది. రాయల నాటకకళా పరిషత్-ప్రొద్దుటూరు, లలితకళా నికేతన్ — రాజమండ్రి మొదలైనచోట్ల నాటకరచనకు బహుమతులు పొందారు. విశ్వసాహితి— హైదరాబాద్, శ్రీ కళానికేతన్— హైదరాబాద్ మొదలైన సాహిత్య నాటక సంస్థలతో



సన్నిహిత సంబంధం వుంది.

1970 తర్వాత నాటక రచన నుంచి దూరమై ప్రభుత్వ విద్యాశాఖలో లెక్చరరుగా చేరాక కథలు, నవలలు, పుంఖాను పుంఖాలుగా వ్రాసి తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. వివిధ పరిషత్తులలో నాటకాలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించి, న్యాయనిర్ణయ పద్ధతులలో మార్పు తీసుకురాగలిగారు. "నాటక సమీక్ష" అనే విమర్శనా గ్రంథం వ్రాశారు.

ఇన్ని సాధించినా — మల్లికార్జునరావు నాటక రచయితగా మరికొన్ని నాటకాలు వ్రాయలేదే అన్నది - అభిమానులకు కలిగే నిరాశ.

—తారకరామారావు

---

"లేదురా! అమ్మాయి మ్యాటినీ సినిమాకెళ్ళింది. అది గుళ్ళో పురాణపఠనం వుందని వెళ్ళింది" రామానందం చెప్పాడు.

"అలాగా! సర్లే" అంటూ మంచినీళ్ళు తాగి, చెంబు గ్లాసు పక్కన పెట్టాడు అచ్యుతం.

"ధనవంతుల అబ్బాయి కథ చెబుతాను విను. ఆ అబ్బాయి తండ్రి కోటీశ్వరుడు. నాలుగు తరాలకు కూర్చుని తిన్నా తరగని ఆస్తి సంపాదించాడు. అక్రమంగానేలే. ఆ అబ్బాయికి డబ్బు ఖర్చు పెట్టడమే తప్ప సంపాదించ వలసిన అవసరం లేదు. అందువల్ల అన్ని దురలవాట్లూ అబ్బాయి అలాంటి అబ్బాయికి దేవత లాంటి అమ్మాయితో పెండ్లి అయింది. ఆ అమ్మాయి కృషి వల్ల ఆ అబ్బాయి పూర్తిగా మారి మంచివాడయ్యాడు. కాకుంటే ఆ అమ్మాయి ఎంత ఓర్చుకున్నా అతడు మంచివాడు కాలేదని ఆ అమ్మాయి విరక్తి చెంది...."

"తప్పావురా. ఈ సారి నువ్వు తప్పావు. రామానందం ఆనందంగా అన్నాడు" "ఆ అబ్బాయికి దురలవాట్లు లేవు ఈ కథలో చాల మంచివాడు."

"చాల మంచివాడు" అచ్యుతం మళ్ళీ అందుకున్నాడు. "దాన ధర్మాలు చేస్తాడు. పేద వాళ్ళను ఆదుకుంటాడు కానీ అతడి భార్యకు ఇది యిష్టం వుండదు. దాన ధర్మాల వల్ల మనుషులు సోమరులుగా తయారవుతారని మానెయ్యమనీ పోరుతుంటుంది. ఆ విషయంగా రోజూ యిద్దరికీ తగాదా. ఈ విషయం పని మనుషులు, నౌకర్ల ద్వారా వూరూ వాడా వ్యాపించి, వాళ్ళ ఆస్తి వివరాలు అందరికీ తెలియడంతో దొంగలు పడి పూచిక పుల్ల వదలకుండా ఇల్లంతా దోచుకుపోయారు. అప్పట్నుంచీ దాన ధర్మాలూ లేవు. యుద్ధాలులేవు. ఆ యింట శాంతి నెలకొంటుంది. ఆ పరిస్థితుల్లో పుట్టిన పసి పాపకు శాంతి అని పేరు పెడతారు"

# నా దేశపు ప్రజలకోసం

మూలం : పెర్సీ బైషీ షెల్లీ
అనువాదం : అబ్బూరి

నా దేశపు జనులారా!
ఇంగ్లండ్ ప్రజలారా!
ఎందుకోసం
మిమ్మల్నణచి వుంచే ప్రభుల కోసం
పొలాల నన్నీ సాగు చేస్తారు
శ్రమించి మించి దీక్షగా
ఖరీదైన దుకూలాలు
నిరంకుశులకోసం నేస్తారు?

ఎందుకోసం జనన
మరణ పర్యంతం
మీ కష్టం పిండి పిండి
మీ రక్తం తాగి బలిసే
క్రియ శూన్య కృతఘ్నులకు
కూడూ గుడ్డా సమకూరుస్తారు
వాళ్ళ సంపదలను
భద్రంగా కాపలా కాస్తారు?

మీ బలవంతపు శ్రమఫలాన్ని
దోచుకునేందుకు వీలుగా
నా దేశపు జనులారా
తేనె టీగల్లారా
కుట్టలేని పనికిరాని క్షుద్ర కీటకాలకోసం
నానావిధ అస్త్ర శస్త్రాలను
శృంఖలాలను
కొరడాలను
నేర్పుతో విరచిస్తారు

ఎందుకోసం?
ఎందుకోసం?
ఆవాసమా? ఆహారమా?
సుఖమా? విరామమా?
ప్రశాంతతా?
ప్రేమామృత శీకరాలా?
దేన్ని మీరు కొనుక్కుంటున్నారు?
మీ బాధల్నీ భయాల్నీ పణంపెట్టి
దేన్ని మీరు కొనుక్కుంటున్నారు?

మీరు నాటిన విత్తు మరొకరికి పంట
మీరు నించిన ధనం వేరొకరి వరం
మీరు నేసిన వస్త్రం మరొకరి కాచ్ఛాదనం
మీరు నిర్మించిన అస్త్రం ధరిస్తుంది వేరొ
కరి హస్తం

విత్తనాన్ని నాటండి- కాని
పంట నిరంకుశులపాలు కానివ్వకండి
సమకూర్చండి ధనాన్ని-కాని
మోసగాళ్ళను దోచుకోనివ్వకండి.
నేయండి వస్త్రాలు- కాని
సోమరులను ధరించనివ్వకండి.
నిర్మించండి ఆయుధాలు-కాని
మీ హస్తమే, మీ రక్షణ కోసం, ధరించాలి!
ఒదిగి పొండి! ఒదిగి పొండి!
మీ కలుగుల్లోకి కంతల్లోకి జైళ్ళల్లోకి

మీరు శృంగారించిన మందిరాలలో
మరొకరిది కదా విలాస జీవనం!
విదిలిస్తారెందుకు?
మీరే తయారించిన సంకెళ్ళను?
చూడండి! మీ కొలిమిలోనే రూపొందించిన
లోహం

తేరిచూస్తున్నది మిమ్మల్నే!

నాగలితో మగ్గంతో పారతో
మీ గోతిని మీరే తవ్వుకోండి!
మీ శవాల్ని కప్పడానికి
మీరే నేసుకోండి వస్త్రాలను!

నా దేశపు జనులారా!
ఇంగ్లండ్ ప్రజలారా!
మీ సమాధుల్ని మీరే నిర్మించుకోండి!
అందమైన ఈ ఇంగ్లండ్ దేశం
చిట్టచివరకి శవమందిరంగా మారేదాకా.

[ఆంగ్ల మహాకవి షెల్లీ రాసిన "సాంగ్ టు ది మెన్ ఆఫ్ ఇంగ్లండ్" కవితకు ఇది స్వేచ్ఛానువాదం. స్వైరానువాదం కాదు. శ్రీ శ్రీ షెల్లీ కవనాన్ని హల్లీసకంతో పోల్చాడు. షెల్లీ మరణించే నాటికి (1822) కారల్ మార్క్స్ నాలుగేళ్ళ శిశువు!]

అచ్యుతం నవ్వాడు.

రామానందం మండిపడి చిటపటలాడి అంతెత్తున ఎగిరి. అచ్యుతం చొక్కా పుచ్చుకుని లాగి.

"ఒరే ఒరే ఏమిట్రా! ఏమిట్రా నీ వుద్దేశం? నేను రాసిన ప్రతి కథను మధ్యలో అందుకుని సాంతం నువ్వు చెప్పేస్తుంటా వేమని నేనంత చేతకాని వాడినా. సన్నెన్ను కథలు రాయలేననా నీఉద్దేశం."




చొక్కా విడిపించుకుని చిద్విలాసంగా నవ్వాడు అచ్యుతం. మంచినీళ్ళ వంపి గ్లాసు రామానందానికిస్తూ "కొంచెం శాంతించరా కోపం తగ్గించుకుని నేను చెప్పేది కాస్త విను." అని మంచి నీళ్ళ రామానందం గొంతులో పోసి అతడిని కుర్చీలో కూర్చోబెట్టి ముఖాన పట్టిన చెమటను కండువాతో తుడిచాడు అచ్యుతం.

"రామానందం. నువ్వు పేరున్న రచయితవే. కాదనను. నీరచనల్లో వైవిధ్యం వుంటుంది. అదీకాదనను. నువ్వుఏభై యేళ్ళ కిందటి కథలు చదివావా! ఇప్పుడవి ఎంత పేలవంగా అనిపిస్తాయి కానీ అప్పట్లో అవి చాల గొప్ప రచనలు ఎందుకంటావ్! ఇప్పటికీ అప్పటికీ పాఠకుల ఊహా శక్తి చాల పెరిగింది. ఆలోచనలు పదునెక్కాయి. అందుకేరానురాను రచయితల బాధ్యతకూడాబాగా పెరుగుతోంది. రచయితలు కొత్తదనం కోసం పాకులాడుతున్నారు. కోతులనూ, పాములనూ, పిల్లులనూ పాత్రలుగా చేసి కథలను అనేక మలుపులు తిప్పుతున్నారు. చేతబడులు. చిల్లంగులూ కథల్లో జొప్పిస్తున్నారు. సాగరకన్యలను. జల చర సుందరులను నాయికా నాయకులుగా చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే మాయల ఫకీరు కథలు కాశీమజిలీ కథలు సాంఘికంతో జోడించి సాంఘిక. ముసుగు వేసి రాస్తున్నారు?

రామానందం ముఖంలో నిరాశ కనిపిస్తోంది. అచ్యుతానికి జాలివేసింది. సమయానికి వచ్చి రామానందం బుర్ర పాడు చేశా

## సాహితీ (సినీ) క్విజ్

1. ప్రతి మాటకు, రంగు, రుచి, వాసన వుంటాయని వాటిని పాటల్లో తూచి వాడిన ప్రముఖ కవి?
2. "ఏకవీర" చిత్రానికి మాటలు మొదటిసారిగా వ్రాసిన పాటలాచార్యుడెవరు?
3. మాటలు, పాటల రచయితలుగా ప్రసిద్ధులైన తండ్రీ కొడుకులెవరు?
4. "ఉందిలే మంచి కాలం ముందు ముందున" అంటూ ముందుకురికిన కవి ఎవరు?
5. సినిమారంగంలో "తాతాజీ" బిరుదాంకితులెవరు?
6. మాటలు, పాటలు వ్రాసి ప్రేక్షకుల్ని, సకాలంలో వ్రాయక నిర్మాతల్ని కంట తడి పెట్టిస్తారనే 'మాట' వడ్డ రచయిత ఎవరు?
7. "రక్త సంబంధం" చిత్రానికి మాటల రచయిత ఎవరు?
8. హాస్య సంభాషణలను వ్రాయటంలో ప్రత్యేకతను పొందిన డి.వి. నరసరాజు మొదటి చిత్రం.
9. నైజాం నంస్థానాన్ని ఎదిరించిన పూర్వాస్థాన కవి ఎవరు?
10. ప్రముఖ సినీ రచయిత, "హాస్యబ్రహ్మ"గారి సుపుత్రుడెవరు?

**సమాధానాలు :**

1. కృష్ణశాస్త్రి
2. డాక్టర్ సి. నారాయణరెడ్డి
3. సీనియర్-జూనియర్ సముద్రాల
4. శ్రీశ్రీ
5. తాపీ ధర్మారావు
6. ఆత్రేయ
7. ముళ్ళపూడి
8. పెద్ద మనుషులు
9. డాక్టర్ దాశరథి
10. భమిడిపాటి రాధాకృష్ణ

నేమోనని బాధ పడ్డాడు. తాను గాని యివాళ రావడం మానేసి వుంటే ఈ పాటికి రామానందం ఏదో ఒక కథ సెలెక్టుచేసి పంపించేవాడేమో! తననుతాను బాగా తిట్టుకున్నాడు.

రామానందం దీర్ఘంగా నిశ్వసించాడు.


"నువ్వన్నదీ నిజమే పాఠకులు రచయితలకన్నా ఎక్కువగా సమాజాన్ని గమనిస్తున్నారు. అయితే సస్పెన్సు కథ రాయలేనంటావా?"

"రాయొచ్చు! అయితే. ఓ రాకుమారుడు తండ్రి ఆరోగ్యం బాగు చేసే నిమిత్తం ఒక మంత్రాల వజ్రాన్ని సేకరించ దానికి పర్వతాలకేసి వెళుతున్నాడు. అంతలో ఒక రాక్షసి అతడి మార్గానికి అడ్డునిలిచింది. తీరా వజ్రం మీద చెయ్యి వేసిన రాజకుమారుడు గాలిలోకి ఎగిరి సుడి తిరుగుతూ వెళ్ళి దక్షిణాఫ్రికాలో నీగ్రోల మధ్య పడ్డాడు. అని రాయొచ్చు. మరు నిమిషం ఏం జరుగుతుందో పాఠకులకు తెలియదు. దీన్ని సాంఘికపు తొడుగులో చూపించాలంటే రాజకుమారుడు రేడియో ఆక్టివ్ పరికరాన్ని లేదా ఎలక్ట్రానిక్ వజ్రాన్ని సంపాదించడానికి హెలికాప్టర్‌లో హిమాలయాలపై దిగాడు. అతడి మార్గానికి ఓ మర మనిషి అడ్డు నిలిచాడు. ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్టు వల్ల మర మనిషి రాజకుమారుడి రాకను కనిపెట్టగలిగాడు అని రాయొచ్చు ఎలక్ట్రానిక్ వజ్రం, ఎలక్ట్రానిక్ చేతబడి, ఎలక్ట్రానిక్ రాక్షసుడు అంటూ ప్రతిదానికి ముందు ఎలక్ట్రానిక్ అన్న పదం కలుపుతూ కాశీ మజిలీ కథను రాసేయ్. అదే సాంఘికం అవుతుంది. సైన్స్ ఫిక్షన్ అవుతుంది. బ్రహ్మాండమైన సస్పెన్సు వస్తుంది కథలో."

రామానందం చిరాకుగా చూశాడు. అచ్యుతం నవ్వుకున్నాడు.

"నీకు నవ్వులాటగానే వుంటుంది. ఒక వేపు సాంఘిక పరిశీలన సామాజిక స్పృహ అంటూ ఇలాంటి కథలు రాయడానికి నాకు మనస్సు ఒప్పదురా. కథ సాంఘికమైనా చివరిదాకా సస్పెన్సు వుండదేమో. ఎక్కడో ఒక చోట ముందు ఏం జరగబోతుందీ పాఠకులకు తెలిసిపోతుందేమో. పాఠకులకు చివరిదాకా వుత్కంఠ నిలిచేలా రాయాలనుకుంటున్నాను."

"అలా చివరిదాకా సస్పెన్సు వుండే కథలు రాయగలిగే రచయిత ఒకడే ఒకడు వున్నాడు" అన్నాడు అచ్యుతం.



"ఎవరు" రామానందం గొంతులో కుతూహలంతో పాటు కించిత్తు అసూయ కూడా తొంగి చూసింది.

"దేవుడు" అచ్యుతం అన్నాడు "అవును భగవంతు డొక్కడే. ప్రతి మనిషి కథలోను చివరిదాకా సస్పెన్సు వుంచ గలుగుతున్నాడు. అవుతుందనుకుంది కాదు కాదనుకుంది అవుతుంది. ఏ క్షణం ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఓ బ్రహ్మాండమైన రచయితకు చెయ్యి విరగవచ్చు. నటుడికి కళ్ళు పోవచ్చు. డాన్సరుకు కాలు విరగవచ్చు. పేదవాడు లక్షాధికారి కావచ్చు. కోటీశ్వరుడు అడుక్కు తినవచ్చు. ఆ సస్పెన్సు అంతమయ్యేది మనిషి జీవితం ముగిసినప్పుడు."

రామానందం నవ్వాడు. "అయితే చివరిదాకా సస్పెన్సు వుండి. పాఠకులలో ఉత్కంఠ కలిగించే రచన నేను చెయ్య లేనంటావా?"

"చెయ్యొచ్చు. హీరోకి సస్పెన్సు అనీ, హీరోయిన్‌కి ఉత్కంఠ అనీ పేర్లు పెట్టు. అప్పుడు కథలో చివరిదాకా సస్పెన్సు ఉత్కంఠ వుంటాయి."

అచ్యుతం నవ్వుతో రామానందం శ్రుతి కలిపాడు.

ఇంతలో రామానందం కూతురు లోపలికి వచ్చింది.

ఆమెను చూసి రామానందం "ఏమ్మా అప్పుడే వచ్చేశావు సినిమా కెళ్ళలేదా" అన్నాడు.

"లేదు నాన్నా నేను గుడికెళ్ళి వస్తున్నాను" అందా అమ్మాయి.

"మరి మీ అమ్మ రాలేదేం ఇంకా గుడిలోనే వుందా" అన్నాడు రామానందం.




"అమ్మ గుడికి రాలేదు నాన్నా! సినిమాకు వెళ్ళింది"

"అదేమిటి గుడికి వెళ్తానని మీ అమ్మ సినిమాకెళితే, సినిమాకు వెళ్ళకుండా నువ్వు గుడికి వెళ్ళావా?"

"కొత్త సినిమా డబ్బాలు రాలేదని సక్కుబాయి వేశారు ఇవాళ. అమ్మ అవతలి వీధి కామాక్షమ్మతో కలిసి అక్కడికి వెళ్ళింది. గుళ్ళో సినిమా మాటింగు వుందనే కామాక్షమ్మ కూతురు, నేను, పద్మ అక్కడికి వెళ్ళాం" అని చెప్పింది రామానందం కుమార్తె.

అచ్యుతం రామానందం వంక చూశాడు కళ్ళెగరేస్తూ.

